# నేడు మండలంలో మంత్రి హరీష్‌రావు పర్యటన

**కాకిజనవాడలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ**

**రాఘవాపూర్‌లో కుంభమేళలో పూజలు**

**న్యాల్‌కల్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:**
ఈ నెల 29వ తారీఖున మండలంలో రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు పర్యటించనున్నట్లు అధికార వర్గాలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సాయంత్రం 5.30 గంటలకు మండలంలోని కాకిజనవాడ గ్రామంలో ఏర్పాటు చేసిన తెలంగణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. సాయంత్రం 6 గంటలకు మండలంలోని రాఘవాపూర్ గ్రామ శివారులోని మంజీరా నది తీరంలో పంచవటి క్షేత్రంలో కొనసాగుతున్న మంజీర (గరుడ గంగ) కుంభమేళలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. మంత్రి తన్నీరు హరీష్‌రావు పర్యటనను పురస్కరించుకుని కాకిజనవాడ, రాఘవాపూర్ గ్రామాల్లో అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నేతలు తగు ఏర్పాట్లు చేస్తున్నారు.




## ఐసిటిసి కేంద్రానికి ఫైవ్ స్టార్ గుర్తింపు

**హుస్నాబాద్, ఏప్రిల్28, ప్రభాతవార్త :**
హుసా ్నబాద్‌లోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సూపరిండెంట్ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న ఐసిటిసి కేంద్రంలో అందిస్తున్న ఏయిడ్స్ నివారణ సేవలు అత్యున్నత ప్రమాణాలతో అందిస్తున్న నేపద్యంలో జాతీయ ఎయిడ్స్ నియంత్రరణ సంస్థ, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రరణ సంస్థ ద్వార గాంధీ మెడికల్ మైక్రోబయాలజీ హెచ్‌వోడి చేతుల మీదుగా ఐసిటిసి కేంద్రానికి ఫైవ్ స్టార్ నాణ్యత ప్రమాణాలు కలిగిన కేంద్రంగా ధృవీకరణ పొందిన నిష్ణాతులు పత్రాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ రమేష్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఫైవ్ స్టార్ గుర్తింపు తీసుకొచ్చిన ఐసిటిసి ల్యాబ్ టెక్నిషియన్ శ్రీధర్, కౌన్సిలర్ తిరుపతిలను సూపరిండెంట్ అభినందించారు.


ఐసిటిసి సిబ్బందికి సర్టిఫికెట్ అందిస్తున్న రమేష్‌రెడ్డి


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

## మన ఊరు మనబడి పనులు వేగంగా పూర్తి చేయాలి : కలెక్టర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
పాఠశాలలకు సెలవులు ఉన్నందున 40 రోజుల్లో మన ఊరు మన బడి పథకం కింద పనులను నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ అదేశించారు. జిల్లాలోని చేర్యాల, దూళ్‌మిట్ట, మద్దూరు, కొమురవెల్లి మండలాల్లోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్లు, ఎంఈవోలు, ఎంపిఓలు, ఎంపిడిఓలు, ఎపిఓలు, ఇంజనీరింగ్ అధికారులతో శుక్రవారం కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్, ఈజీఎస్ కింద చేసే పనుల్లో మరుగుదొడ్లు, కిచెన్‌షేడ్ పూర్తి చేసిన తర్వాత ప్రహరీగోడ, అదనపు తరగతి గదులు పూర్తి చేయాలన్నారు. అయా మండలాల్లో పనులు వేగంగా నడవడం లేదన్నారు. ఈజీఎస్ పనుల్లో చాలా వెనకబడి ఉన్నందున మండలాల్లో పాఠశాలల పనులను పర్యవేక్షణ చేయాలని డీఈఓ, ఎంపిడిఓలును అదేశించారు. మళ్లి సమావేశంలోపు పనుల్లో వేగం పెంచి పూర్తి చేయాలన్నారు. సమీక్షాలో డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి, డీఈర్డీఓ పిడి చంద్రమోహన్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి భావంతోనే సన్మార్గం : ఎమ్మెల్సీ


దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:**
ప్రతి ఒక్కరు భక్తిభావం పెంపోందించుకోవడం ద్వారా సన్మార్గంలో పయనించేందుకు దోహదపడుతుందని మెదక్ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధి మిర్జాపల్లి గ్రామంలో శ్రీ పెద్దమ్మ తలి ఆలయ వార్షికోత్సవాలలో ఆయన పాల్గొని అమ్మవారిని దర్శనం చేసుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ముదిరాజ్ సంఘం సభ్యులు, ఆలయ కమిటి సభ్యులు ఎమ్మెల్సీకి ఘనంగా స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అమ్మవారి కళ్యాణాన్ని తిలకించేందుకు గ్రామం నుండే కాకుండా చుట్టు ప్రక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గోని, పూజలు నిర్వహించి మొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు పెంటయ్య, సుదర్శన్, శంకర్, లక్ష్మయ్య, మల్లేశం, సత్తయ్య, సురెష్, శేఖర్, మహేష్, రాములు, రామాయంపేట మాజీ మార్కేట్ కమిటీ చైర్మన్ గంగా నరెందర్, సర్పంచులు రాజిరెడ్డి, పోచయ్య, యాదవరావు, సిద్దిరాములు, పీఎసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మనోజ్, రమేష్, బిక్షపతి, నాగరాజు, రమేష్, కరుణాకర్, అరుణ్ తదితరులు పాల్గోన్నారు.

## మంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలన


మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**కంది, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** ఈ నెల 29వ తారీఖున రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు జిల్లా పర్యటన చేయనున్న సందర్బంగా శుక్రవారం సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఏర్పాట్లను పరిశీలించారు. వీరశైవ లింగాయత్ భవన నిర్మాణానికి మంత్రి హరీష్‌రావు భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించనున్న సందర్బంగా అధికారులు చేస్తున్న ఏర్పాట్లను చింత ప్రభాకర్ పరిశీలించి తగు జాగ్రత్తలు సూచించారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ నగేష్, మాజీ సిడిసి చైర్మన్ విజేందర్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, వీరశైవ లింగాయత్ సమాజ్ జిల్లా అధ్యక్షులు మధు శేఖర్, నాయకులు జివి శ్రీనివాస్, నవీన్, కంది తహసీల్దార్ పాల్గొన్నారు.

## కుంభమేళలో మంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలన

**న్యాల్‌కల్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** ఈ నెల 29వ తారీఖున మండలంలోని రాఘవాపూర్ గ్రామ శివారులో గల గల మంటూ ప్రవహిస్తున్న మంజీర నది తీరంలో పంచవటి క్షేత్రం పరిసరాల్లో కొనసాగుతున్న కుంభమేళలో పాల్గొనేందుకు హాజరవుతున్న రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్‌రావు పర్యటనను పురష్కరించుకుని శుక్రవారం డిపిఓ సురేష్ మోహన్ ఏర్పాట్లను పరిశీలించారు. మంజీర తీరంలో స్నానఘట్టాల వద్ద, ఆలయాల్లో దర్శన సమయంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలపై డిపిఓ అధికారులకు సూచించారు. అంతకు ముందు మంజీరాలో పాద ప్రక్షాళన చేసుకుని పంచవటి క్షేత్రంలోని ఆలయాల్లో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో నారాయణ ఖేడ్ డిఎల్‌పిలో సంజీవరావుఉ, ఎంపిడిఓ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కుంభమేళలో మంత్రి హరీష్‌రావు పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న డిపిఓ దృశ్యం

# సిపిఆర్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి**

**గజ్వేల్, ఏప్రిల్ 28 (ప్రభాతవార్త):**
వయసుతో నిమిత్తం లేకుండా వివిధ వ్యాధుల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని, గతంలో ఎన్నడూ లేని విధంగా 30 సంవత్సరాల లోపు వారు సైతం గుండె పోటుతో మృతిచెందుతున్నారని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సి పల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాల యంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ విజయరాణి ఆధ్వర్యంలో సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుకోకుండా ఒక వ్యక్తి స్పృహ కోల్పోయి పడిపోతే ఆ వ్యక్తి పరిస్థితిని ప్రాథమికంగా అంచనా వేసి వైద్యులు సూచించిన విధంగా గుండెకు సంబంధించిన కొన్ని నియమాలు పాటిస్తే ఆ వ్యక్తి ప్రాణాలను మనం కాపాడిన వారమవుతామన్నారు. స్పృహతప్పి పడిపోయిన వ్యక్తి చాతిపై 30 సార్లు నొక్కి రెండు సార్లు నోటి ద్వారా శ్వాసను అందిస్తే ఆ మనిషి బ్రతికే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ మధ్య తరచూ ఇలాంటి సంఘటనలతో మరణిస్తున్నారని అందు కోసమే ప్రతి ఒక్కరూ సిపిఆర్ విధానంపై అవగాహన పెంచుకోవాలన్నారు. సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీసు సిబ్బందికి, ఆటో డ్రైవర్లకు, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ, మున్సిపల్ సిబ్బందికి సిపిఆర్‌పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. సిపిఆర్‌పై అవగాహన పెంచుకొని మన కళ్ళ ఎదుట ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటే వారి ప్రాణాలు కాపాడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో తీగుల్ వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, వైస్ చైర్మన్ జకియొద్దీన్, కౌన్సిలర్లు బొగ్గుల చందు, రహీం, తలకొక్కుల దుర్గాప్రసాద్, బాలమణిశ్రీనివాస్‌రెడ్డి, షహనాజ్‌సమీర్, మామిడి విద్యారాణి శ్రీధర్, లక్ష్మి కిషన్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు ఉమర్, నంగునూరి విజయలక్ష్మి సత్యనారాయణ, ఇస్మాయిల్, గంగిశెట్టి రాజు, మున్సిపల్ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.


సిపిఆర్‌పై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి


సావిత్రిబాయిపూలే విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న రోజాశర్మ

## దేశానికే ఆదర్శం పెద్దబడి

**-జడ్పి చైర్‌పర్సన్ రోజారాధాకృష్ణశర్మ**

**హుస్నాబాద్, ఏప్రిల్28, ప్రభాతవార్త :**
హుస్నాబాద్‌లోని ప్రభుత్వ బాలుర పాఠశాల(పెద్దబడి) దేశానికే ఆదర్శం అని జడ్పి చైర్‌పర్సన్ రోజారాధాకృష్ణశర్మ అన్నారు. శుక్రవారం రోజున పాఠశాల 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర ్బంగా నిర్వహింస్తున్న వజ్రోత్సవాలు ఐదవ రోజుకు చేరుకున్న సందర్బంగా పాఠశాలలో 1985,86 విద్యార్థులు ఏర్పాటు చేసిన భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ దేశానికి స్వతంత్ర్యం రాకముందు ప్రారంభమైన పాఠశాలలో పూర్వ విద్యార్థులు వజ్రోత్సవాల కార్యక్రమాన్ని సప్తాహం పేరుతో వారం పాటు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. రాష్ట్రంలో ఒక పాఠశాల ఇలాంటి వేడుకలు నిర్వహించడం మొదటిసారి చూస్తున్నామన్నారు. అనంతరం ఎమ్మెల్యే సతీష్‌కుమార్ భార్య, ప్రొఫెసర్ షమిత మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళలతో ఈ వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అంతకు ముందు 1990-91 బ్యాచ్ మహిళలు బత్తుకమ్మ, బోనాలతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. బతుకమ్మను పాఠశాల ఆవరణలో పేర్చి వారే స్వయ ంగా దప్పులు కొడుతూ బతుకమ్మ ఆడుతూ అలరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, వజ్రోత్సవాల కమిటి కన్వినర్ కొండ లక్ష్మన్, ఎంపిపి లకావత్ మానససుభాష్, ప్రధానోపాధ్యాయురాలు బండారు మనీల, అక్కన్నపేట జడ్పిటిసి భూక్య మంగ శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ ఎడబోయిన రజినితిరుపతిరెడ్డి, కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ విద్యావిధానం 2020 విద్యావ్యవస్థకు ప్రమాదం

**సదస్సులో వక్తల అభిప్రాయం**

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:**
దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న నూతన జాతీయ విద్యావిధానం 2020 విద్యావ్యవస్థకు పెనుప్రమాదంగా మారబోతుందని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ చక్రధర్‌రావు అన్నారు. సంగారెడ్డిలోని గాంధీ సెంటనరీ హైస్కూల్‌లో తెలంగాణ విద్యా పరిరక్షణ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతన జాతీయ విద్యావిధానం 2020 అనే అంశంపై నిర్వహిస్తున్న సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. భారతదేశంలో నూతన జాతీయ విద్యావిధానం అమలు చేస్తున్న క్రమంలో లౌకికత్వ విలువలు, సౌభ్రాతృత్వం, ప్రజాస్వామిక విలువలకు స్థానం లేకుండా పోతుందన్నారు. నూతన విద్యావిధానంలో శాస్త్రీయ అంశాల స్థానంలో ఆశాస్త్రీయ అంశాలను చేర్చడం అప్రజాస్వామికమన్నారు. భవిష్యత్తు విద్యలో ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయికరణ పెరిగిపోయి అట్టడుగు వర్గాలకు విద్య అందకుండా పోతుందన్నారు. అందరికీ విద్య అనేది భ్రమగానే మిగిలిపోతుందన్నారు. సామాన్య ప్రజలకు విద్య దక్కకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముమ్ముందు ప్రభుత్వ పాఠశాలలు మూతపడే ప్రమాదం దగ్గరలోనే ఉందని పేర్కొన్నారు. మతోన్మాదం పౌరుల భావ వ్యక్తికరంపై దాడులు చేస్తుందని, ఇవ్వాళ శాస్త్రీయ అంశాలు బోధిస్తుంటే దాడులు చేసే పరిస్థితులు వచ్చాయన్నారు. నేడు విద్యావ్యవస్థ నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురవుతుందని తెలిపారు. సమీక్షలు లేని విద్యారంగం, నిధులు లేమి, బడ్జెట్ తగ్గింపులు, తత్ఫలితంగా పాఠశాల వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. జాతీయ విద్యావిధానం వల్ల విద్యార్థుల సంఖ్యకు ముడిపెట్టి రాష్ట్రంలో సుమారు 1300 పాఠశాలలను మూసివేసేందుకు ప్రయత్నిస్తోందన్నారు. పాఠశాలల మూసివేతకు వ్యతిరేకంగా తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా పోరాడుతుందన్నారు. అనంతరం తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రొఫెసర్ కె.లక్ష్మీనారా యణ, టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వై.అశోక్‌కుమార్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు సంజీవయ్య, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆనంతయ్య, మార్పు కళా మండలి ఎన్నారు, రాష్ట్ర కౌన్సిలర్లు లక్ష్మయ్య యాదవ్, రాజిరెడ్డి, సోమశేఖర్, నాగేశ్వర్, సమతా సైనికదళ్ మాజీ జాతీయ ఛైర్మన్ చంద్రయ్య, ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్, పిడిఎస్‌యు ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బిచ్చయ్య, జనార్ధన్‌రెడ్డి, విజయ్‌భాస్కర్, పాండురంగారెడ్డి, జిల్లా కార్యదర్శులు అశోక్‌కుమార్, మల్లికార్జున్, నర్సింలు, రాం చందర్, భీంవంశీ, సంతోష్‌కుమార్, ఇరుషాద్, చంద్రశేఖర్, నిమ్మల కిష్టయ్య, సాయిలు చారి, జనార్దన్, గీతామాలిని, వాసవి, హేమలత, సంతోషమ్మ, శ్రీనివాసాచార్యులు, సా యిలు, సాంబశివుడు, సామెల్, గోపాల్, సుభాష్‌రావు, విజేందర్‌రెడ్డి, భూమి శ్రీనివాస్, జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ చక్రధర్‌రావు

## జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ : సీపీ శ్వేత

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
జిల్లాలోని 13 పరీక్ష కేంద్రాలలో ఈనెల 29న నిర్వహించే జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు సీపీ శ్వేత తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్ష సెంటర్స్ సమీపంలో 500 మీటర్ల వరకు ప్రజలు గుమికూడి ఉండొద్దని సమీపంలో జిరాక్స్ సెంటర్లు మూసి వేయాలన్నారు. పరీక్ష సమయంలో పోలీసు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్ష సమయానికి గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. విద్యార్థులు ఎలాంటి అందోళనకు గురి కాకుండా పరీక్ష రాయాలన్నారు. జిల్లాలో వివేకానంద విద్యాలయం దుబ్బాక, జిల్లా పరిషత్ బాలురుల పాఠశాల మిరుదొడ్డి, సెంట్ మేరీస్ విద్యానికేతన్ ప్రజ్ఞాపూర్, సెంట్‌జోసెఫ్ గర్ల్స్ హై స్కూల్ గజ్వేల్, తెలంగాణ మోడల్ స్కూల్ గర్ల్స్ ముట్రాజ్‌పల్లి, గవర్నమెంట్ హై స్కూల్ పారుపల్లి సిద్దిపేట, గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ చార్వదాన్ వీధి, గవర్నమెంట్ హై స్కూల్ మెదక్ రోడ్డు సిద్దిపేట, గవర్నమెంట్ న్యూ హైస్కూల్ కరీంనగర్ రోడ్డు సిద్దిపేట, వికాస్ హై స్కూల్ సిద్దిపేట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురులు హుస్నాబాద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు హుస్నాబాద్, తెలంగాణ మోడల్ స్కూల్ చేర్యాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. 2329 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. పరీక్ష ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు నిర్వహించనున్నారు.


పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

## పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**అల్లాదుర్గం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:**
మెదక్ జిల్లా అల్లాదుర్గం మండల పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం జిల్లా ఎస్‌పి రోహిణి ప్రియదర్శిని ఆకస్మీకంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించి, నేషనల్ హైవే రహదారిని పరిశీలించారు. అనంతరం నేషనల్ హైవే అథారిటీ అధికారులతో రోడ్డు ప్రమాదాలను జరిగే ప్రదేశాల్లో జాగ్రత్తవహించాలని తెలిపారు. పోలీస్ సిబ్బంది విధి నిర్వహణ గురించి ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ప్రధానంగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. నేరాల నియంత్రణలో సిసి కెమెరాల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని వాహనదారులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం సిఐ జార్జ్, ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి, నేషనల్ హైవే అథారిటీ అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

## బీఆర్ఎస్ నాయకులు చెప్పిన వారికే డబుల్ ఇళ్లు

**- వైయస్ఆర్‌టిపి సంగారెడ్డి అసెంబ్లీ కోఆర్డినేటర్ సాయినాథ్‌రెడ్డి**

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:**
ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులు చెప్పిన వారికే అధికారులు డబుల్ ఇళ్లు మంజూరు చేస్తున్నారని వైయస్ఆర్‌టిపి సంగారెడ్డి అసెంబ్లీ కోఆర్డినేటర్ సాయినాథ్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన వైయస్ఆర్‌టిపి కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సదాశివపేటలో డబుల్ ఇళ్ల పంపకాల్లో అక్రమాలు చోటుచేసుకున్నాయని దీనిపై ఉన్నతాధికారులు పూర్తిస్థాయి విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. సంగారెడ్డిలో ఎన్నో ఏళ్లుగా సదాశివపేటలో సంవత్సరాల తరబడి అద్దె ఇళ్లలో, గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న వారికి ఇళ్లు రాలేదని, బీఆర్ఎస్ నాయకులు చెప్పిన వారికి ఇల్లు ఉన్నా కూడా డబుల్ ఇళ్లు వచ్చాయని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్‌టిపి జిల్లా యూత్ కోఆర్డినేటర్ ఆనంద్‌గౌడ్, జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ సతీష్, ఎల్లయ్య, మైపాల్, మహేష్, సత్యనారాయణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రావ్స్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:**
పర్మిషన్ లేకుండా పదవ తరగతి వరకు అడ్మిషన్ల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్న రావ్స్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా విద్యాధికారి కార్యాలయంలో సూపరిండెంట్ సురేఖకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా కొత్లాపూర్‌లో జహీరాబాద్, సదాశివపేట రావ్స్ స్కూల్స్ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అసలు పర్మిషన్ లేకుండానే సిబిఎస్ పేరుతో విచ్చల విడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. 8వ తరగతి విద్యార్థులకు 75 వేల రూపాయలు ఫీజు తీసుకుంటున్నారని, 9, 10వ తరగతి విద్యార్థులకు ఎంత ఫీజు ఉంటుందో అర్థమవుతుందన్నారు. రావ్స్ స్కూల్ యజమాన్యం (ఇన్నోవిఎస్)గా పాఠశాల పేరు మార్చి అడ్మిషన్లు తీసుకుంటున్నారని, వెంటనే రావ్స్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామన్నారు.


వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

## వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**కొల్చారం, ఏప్రిలన 28, ప్రభాతవార్త:** రైతులు మధ్య దళారులను ఆశ్రయించకుండా తాము పండించిన వరి ధాన్యాన్ని వరి కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రయోజనం పొందాలని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్మన్ సునితా లక్ష్మారెడ్డిలు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో సొసైటీ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే,, చైర్మన్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపిడిఓ గణేష్‌రెడ్డి, ఎంపిపి కోరబోయిన మంజుల కాశీనాథ్, జడ్పీటిసి సభ్యులు ముత్యం గారి మేఘమాల, సంతోష్‌కుమార్, మెదక్ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ సావిత్రిరెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్, అంసానిపల్లి సొసైటీ చైర్మన్ మన్నే రాములు, వైస్ చైర్మన్ నర్సాగౌడ్, కొల్చారం సొసైటీ చైర్మన్ నాగురు మనోహర్, చిన్న ఘనపూర్ సొసైటీ చైర్మన్ నాగయ్య, ఆత్మ కమిటి చైర్మన్ గౌరె వెంకట్‌రెడ్డి, నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు యాబన్న, రవితేజరెడ్డి, పాశం మానస శ్రీనివాస్‌రెడ్డి, బండి సుజాత రమేష్, వీరారెడ్డి, నేదార్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేలకొరిగిన జొన్న పంట


వర్షానికి నేల కొరిగిన జొన్న పంట దృశ్యం

**అల్లాదుర్గం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:**
అల్లాదుర్గం మండలంలోని పలు చోట్ల ఇటీవల కురిసిన గాలి వర్షానికి ఆరుగాలం పండించి చేతికొచ్చిన్న జొన్న, వరి పంటలు నేలకొరిగాయి. అల్లాదుర్గం గ్రామానికి చెందిన బేతయ్యకు చెందిన రెండు ఎకెరాల జొన్న పంట పూర్తిగా నష్టం వాటిల్లింది. ఎండనక వానానక, రేయింబవళ్ల కష్టపడి శ్రమించిన పంట చివరికి చేతికొచ్చేసరికి వర్షం కారణంగా రైతులు నష్టపోయారని లబోదిబోమంటున్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతులకు ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయాన్ని అందించే విధంగా కృషి చేయాలని రైతులు కోరుతున్నారు.

## మంత్రి హరీష్‌రావుకు ఆహ్వాన పత్రిక అందజేత


పోచమ్మ బోనాల కార్యక్రమంలో పాల్గొనాలని మంత్రి హరీష్‌రావుకు అహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

**చిన్నకోడూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :**
చిన్నకోడూరు మండల కేంద్రంలో ఈనెల 29న మాల కుల సంక్షేమ సంఘం అధ్వర్యంలో నిర్వహించే శ్రీ మాల నల్లపోచమ్మ బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొనాలని శనివారం హైదారాబాద్‌లోని మంత్రి తన్నీరు హరీష్‌రావు స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి అహ్వాన పత్రికను అందించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు కాముని ఉమేష్‌చంద్ర, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, మాల కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కడారి కనకయ్య, ఉపాధ్యక్షులు ఇలంగి దేవరాజ్, కోశాధికారి కటికం రవి, కుల పెద్దలు గుడుమల్ల హన్మంత్, పిట్ల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## రైతు పరామర్శ కాంగ్రెస్ బృందం సభ్యులుగా ప్రభాకర్‌రెడ్డి

**పాపన్నపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** రైతు పరామర్శ కాంగ్రెస్ పార్టీ బృంధం సభ్యులుగా మెదక్ జిల్లా కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్‌కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల కురిసన భారీ వర్షాలకు పంటలు నష్టపోయి అదోగతి పాలైన రైతులను పరామర్శించేందుకు రాష్ట్ర కాంగ్రెస్ కమిటి 12 మందిలో నాలుగు బృంధాలను ఏర్పాటు చేయగా అందులో పాపన్నపేట మండలం నుంచి ప్రభాకర్‌రెడ్డిని నియమించినట్లు వివరించారు. బాధ్యతలు స్వీకరించిన నాయకులకు త్వరలోనే జిల్లాలు కేటాయించిన క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతుల కష్టసుఖాలను తెలుసుకుంటారని, రైతులకు అండగా ఉంటారని వివరించారు.



ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌కు ఆహ్వానిస్తున్న వీరశైవ లింగాయత్‌లు

## భవన నిర్మాణ శంకుస్థాపనకు రావాలి

**చౌటకూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** ఈ నెల 29వ తారీఖున సంగారెడ్డి జిల్లా కంది మండలంలోని కాశీపూర్ గ్రామంలో నిర్వహించనున్న వీరశైవ లింగాయత్ భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరుకావాలని జిల్లా వీరశైవ లింగాయత్ సమాజ్ బాధ్యులు అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌కు శుక్రవారం ఆహ్వాన పత్రికలను అందించి ఆహ్వానించారు. శంకుస్థాపన కార్యక్రమానికి హాజరుతానని ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వీరశైవులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మునిపల్లి మండలం మాజీ ఎంపిపి అధ్యక్షులు బాబుపాటిల్, పిఎసిఎస్ చైర్మన్ విజయ్ కుమార్, వట్‌పల్లి మండల నాయకులు అడిగే జగదీశ్వర్, చౌటకూరు మ డల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చౌకంపల్లి శివకుమార్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆత్మకూర్ నాగేష్, వీరశైవ లింగాయత్ సమాజన రాష్ట్ర నాయకులు సిద్దేశ్వర, రామప్ప తదితరులు పాల్గొన్నారు.

## మంజీరా పుష్కరాలకు రావాలి



మంజీర పుష్కరాలకు రాజును ఆహ్వానిస్తున్న ఆలయ పూజారి

**సదాశివపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా పేరూర్ గ్రామంలో నిర్వహించే మంజీరా పుష్కరాలకు హాజరుకావాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజును ఆలయ పూజారి దురోద్బల రాజమౌళి శర్మను ఆహ్వానించారు. శుక్రవారం పులిమామిడి రాజును పూజారి శర్మ ప్రత్యేకంగా కలుసుకుని శాలువాతో సత్కరించి ఆహ్వాన పత్రికను అందచేశారు. పుష్కరాలకు హాజరవుతానని రాజు సానుకూలంగా స్పందించినట్లు పూజారి వివరించారు. కార్యక్రమంలో మహంకాళి, వెంకట రామచంద్రగుప్త, జగత్, కృష్ణ, పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## బిక్షాటన చేస్తూ విఓఏల వినూత్న నిరసన



బిక్షాటన చేస్తూ నిరసన తెలుపుతున్న విఓఏల దృశ్యం

**పుల్కల్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** తమ న్యాయమైన 9 డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మె చేస్తున్న ఐకెపి విఓఏలు శుక్రవారం వినూత్న రీతిలో నిరుసన వ్యక్తం చేశారు. శుర్రారం విఓఏలు భిక్షాటన చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. సెర్ప్ ఉద్యోగులుగా గురినంచి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతం 26వేల రూపాయలు చెల్లించాలని, 10 లక్షల రూపాయల సాధారణ, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని, సెర్ప్ నుంచి ఐడి కార్డులు ఇవ్వాలన్న తదితర డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

## వైఎస్ఆర్ తెలంగాణ పార్టీలో చేరికలు



బాపు మల్‌శెట్టి ఆధ్వర్యంలో పార్టీలో చేరుతున్న కార్యకర్తలు

**నారాయణఖేడ్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ మండల పరిధిలోని సత్యగామ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి సుమారు 50 మంది కార్యకర్తలు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీలో చేరారు. శుక్రవారం వై. ఎస్. ఆర్. తెలంగాణ పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్య క్షులు, నారాయణఖేడ్ నియోజకవర్గం అసెంబ్లీ ఇంఛార్జి బాపు మల్‌శెట్టి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు వై.ఎస్.ఆర్. తెలంగాణ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి బాపు మల్‌శెట్టి వైఎస్ఆర్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మల్లేష్ ముదిర్జాజ్,అంజయ్య, యాదుల్, శ్రీను, రాజు, మహేష్, ఏసు, సురేష్,శంకర్, మహిపాల్, అరవింద్, శ్రీను, యాదయ్య, గైని రాజు, ఫయాజ్, మహేష్ పార్టీలో చేరారు. పార్టీ నాయకులు గణేష్, పాల్గొన్నారు.

## నాయబ్ తహసీల్దార్‌గా మల్లేశం

**సంగారెడ్డి టౌన్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** సంగారెడ్డి మండల నూతన నాయబ్ తహసీల్దార్‌గా ఎస్ మల్లేశం శుక్రారం పదవీ బాధ్యులు స్వీకరించారు. రెవిన్యూ కార్యాలయలో ఇంత వరకు డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన సదత్ అలీని జిల్లా అధికారులు జహీరాబాద్ ఆర్డీఓ కార్యాలయానికి బదిలీ చేశారు. బదిలీ అయిన డిప్యూటీ తహసీల్దార్ సాదత్ అలీని కార్యాలయ అధికారులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. నూతనంగా విధుల్లో చేరిన మల్లేశంను అధికారులు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.

## తల్లీ కూతురు అదృశ్యం

**వర్గల్, ఏప్రిల్ 28 (ప్రభాతవార్త):** ఐదు సంవత్సరాల కూతురితో పాటు తల్లి అదృశ్యమైన సంఘటన వర్గల్ మండలం చౌదరిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గౌరారం ఎస్ఐ సంపత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చౌదరిపల్లి గ్రామానికి చెందిన చెల్మిళ్ళ ఐలమ్మ, బాలమల్లుల చిన్న కూతురు మమతను గత ఎనిమిదేళ్ళ క్రితం అదే గ్రామానికి చెందిన బీద రాజు అనే వ్యక్తితో వివాహం జరిపించగా వారికి కూతురు అవంతిక(5) ఉన్నది. కాగా 8 నెలల క్రితం రాజు రోడ్డు ప్రమాదంలో గాయపడగా నడవలేని స్థితిలో ఉన్నాడు. 27వ తేదీ గురువారం మధ్యాహ్నం బీద రాజు, అతని తల్లి నాగవ్వలు మమతతో గొడవ పడ్డారు. దీంతో మమత తన కుమార్తె అవంతికతో కలిసి గురువారం సాయంత్రం ఇంటి నుండి వెళ్ళిపోయింది. కుటుంబసభ్యులు బంధువుల ఇళ్ళలో, చుట్టుపక్కల వెతకగా ఎటువంటి ఆచూకీ లభించలేదు. దీంతో మమత తండ్రి బాలమల్లు గౌరారం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## కుకునూరుపల్లి అంగన్‌వాడిల్లో గ్రాడ్యుయేషన్ డే

**కొండపాక, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**

కుకునూరుపల్లి మండల కేంద్రంలోని అంగన్‌వాడి కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ డేను శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ జయంతి, సిడిపిఒ శారధావావు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మాధవి, ఏఎన్ఎం పద్మ, అంగన్‌వాడి టీచర్లు భాగ్యల క్ష్మి, పరిపూర్ణ, భాగ్య, కుమారి, తల్లులు, గర్భిణీలు, బాలింతలు, ప్రీ స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



కందిలో నివరదిక సమ్మెలో పాల్గొన్న జూనియర్‌పంచాయితీ కార్యదర్శుల దృశ్యం



కంగ్టిలో సమ్మెలో పాల్గొన్న జూనియర్ పంచాయితీ కార్యదర్శుల దృశ్యం



పుల్కల్‌లో సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శుల దృశ్యం



సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులకు మద్దతు తెలుపుతున్న కార్యదర్శుల దృశ్యం

### జూనియర్ పంచాయతీ కార్యదర్శులను

# రెగ్యులరైజ్ చేయాలి

## నిరవధిక సమ్మె ప్రారంభం

**కంది, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** కంది గ్రామంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుల జూనియర్ పంచాయితీ కార్యదర్శులు శుక్రవారం నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్బంగా జూనియర్ పంచాయితీ కార్యర్శులు అశోక్, వందన, విక్రాంత్, స్వాతి, రవి, లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ 4 సంవత్సరాల ప్రొబేషనరీ కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలన్నారు. పంచాయితీ కార్యదర్శు ల క్యాడర్ స్ట్రెంత్ నిర్దారించి ప్రకటించాలని సూచించారు. విధి నిర్వహణలో మృతి చెందిన జూనియర్ కార్యదర్శుల కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాల వారికి ఉద్యోగ నియామకాలు చేపట్టాలని వివరించారు. జీఓ 317 వల్ల నష్టపోయిన పంచాయితీ కార్యదర్శులకు న్యాం చేస్తూ పరస్పర స్పౌజ్ బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

### కంగ్టి మండలకేంద్రంలో..

**కంగ్టి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** జూనియర్ పంచాయితీ కార్యదర్శులు తమను క్రమబద్దీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల కేంద్రమైన కంగ్టిలోని మండల పరిషత్ కార్యాలయ ఆవణలో నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్బంగా జూనియర్ పంచాయితీ కార్యదర్శులు మాట్లాడుతూ తమను రెగ్యూలరైజేషన్ చేయడంతో పాటు సర్వీస్ కౌంట్, సీనియర్ అసిస్టెంట్ పేస్కేల్ అందచేయాలన్నారు. తమ డిమాండ్‌లు పరిష్కారం అయ్యే వారకు సమ్మెను కొనసాగిస్తా మన్నారు. జూనియర్ పంచాయితీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు ఉపాధి డీఈఓలు మద్దతు ప్రకటించారు.

### పుల్కల్ మండలకేంద్రంలో..

**పుల్కల్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పుల్కల్‌లో మండల పరిషత్ కార్యాలయం ముందు జూనియర్ పంచాయితీ కార్యదర్శులు నిరవధిక సమ్మెను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్బంగా జూనియర్ పంచాయితీ కార్యదర్శులు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలు ప్రొబేషన్ సమయం పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యూలర్ చేయాలని డిమాండ్ చేస్తూ శాంతియుత నిరవధిక సమ్మెకు శ్రీకారం చుటారు. ఈ సందర్బంగా జూనియర్ పంచాయితీ కార్యద ర్శులు మాట్లాడుతూ ప్రొబేషనరీ కాలాన్ని సర్వీస్ కాలంగా పరగణించాలని, రెగ్యూలరైజ్ చేయడంతో పాటు సీనియర్ అసిస్టెంట్ పే స్కేలు అమలు చేయాలన్నారు. ఎపిఎస్‌లను జెపిఎస్‌లుగా రెగ్యూలర్ చేయాలన్నారు. పంచాయితీ కార్యదర్శుల క్యాడర్ స్ట్రెంత్ నిర్ధారించి ప్రకటించాలన్నారు. విధి నిర్వాహణలో మృతి చెందిన వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడంతో పాటు కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. జూనియర్ పంచాయితీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మెకు ఉపాధి హామి ఉద్యోగులు తమ సంపూర్ణ మద్దతు ప్రకటిం చారు.

### జహీరాబాద్(మొగుడంపల్లి)లో..

**జహీరాబాద్(మొగుడంపల్లి), ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని మండల కేంద్రమైన మొగుడంపల్లిలో జూనియర్ పంచాయితీ అధికారులు శుక్రవారం నిరవధిక సమ్మెకు ఉపక్రమించారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో చేస్తున్న సమ్మెకు సీనియర్ పంచాయితీ కార్యదర్శులు తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్బంగా జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు నవీన్ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలు ప్రొబేషనరీ కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలని, సీనియర్ అసిస్టెంట్ పే స్కేలు వర్తింప చేయాలని, ఎపిఎస్‌లను జూనియర్ పంచాయితీ కార్యదర్శులుగా రెగ్యూలర్ చేయాలని, పంచాయితీ కార్యదర్శుల క్యాడర్ స్ట్రంత్ నిర్ధారించి ప్రకటించాలని డిమాండ్ చేశారు. జూనియర్ కార్యదర్శులు మల్లేష్ గౌడ్, నరసింహ, సంగయ్యస్వామి, విజయశాంతి తదితరులు పాల్గొన్నారు.

### ఝరాసంగం మండల కేంద్రంలో..

**ఝరాసంగం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** ఝరాసంగంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మెను ప్రారంభిం చారు. ప్రొబేషనరీ కాలాన్ని పూర్తి చేసుకున్న వారికి వెంటనే రెగ్యూలర్ కార్యదర్శులుగా గుర్తిం చాలని తెలంగాణ రాష్ట్ర పంచాయితీ కార్యదర్శుల అసోసియేషన్ నాయకులుల డిమాండ్ చేశారు. పంచాయితీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లనువెంటనే పరిష్కరించాలని వారు వివరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే తమకు న్యాయం చేసేలా జీఓలు జారీ చేయాలని హితువు పలికారు.



బిక్షాటన చేస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శుల దృశ్యం



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబభిస్తున్న చందన రెడ్డి

## గొలుకోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

### -వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపిపి

**పాపన్నపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను దళారులకు అమ్ముకుని నష్టపోవద్దని, వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి అధ్యక్షులు చందనా ప్రశాంత్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని ఆరేపల్లి, యూసుఫ్‌నేట గ్రామాల్లో కొత్తపల్లి సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను చందన రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్బంగా చందన రెడ్డి మాట్లాడుతూ కేంద్రానికి తరలించే వరి ధాన్యంలో తాళ్లు, పొల్లు లేకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు. అకాల వర్షాల వల్లపంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శ్రీనాథ్‌రావుఉ, దాసు కొత్తపల్లి సొసైటీ చైర్మన్ రమేష్ గుప్తా, ఏడుపాయల పాలక మండలి సభ్యులు శ్రీనివాస్‌రావుఉ, నాయకులు సాయిలు, ఉమా మహేశ్వర్‌రావు, మాణిక్‌రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యాల్లో ప్లాస్టిక్ నియంత్రిస్తే బంగారం ఇస్తాం

### -ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



ప్లాస్టిక్ తీసుకువచ్చిన మహిళకు వెండి నాణెం అందజేస్తున్న ప్రతాప్‌రెడ్డి

**ములుగు, ఏప్రిల్ 28 (ప్రభాతవార్త):**

సిద్దిపేట జిల్లా ములుగు మండలం క్షీరసాగర్ గ్రామంలో ప్రజలు శుభకార్యాలకు ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించి పర్యావరణాన్ని పరిరక్షించిన వారికి 2.5 గ్రాముల బంగారం కెబిఆర్ ఫౌండేషన్ ద్వారా ఇవ్వడం జరుగుతుందని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. కెబిఆర్ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి మన్ననలు అందుకుంటున్న ఫౌండేషన్ అధినేత కొన్యాల బాల్‌రెడ్డి ఇప్పుడు నూతన ఒరవడితో ఆలోచించి క్షీరసాగర్ గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలన్న దృఢసంకల్పంతో ముందుకు వెళ్తున్నారు. ప్లాస్టిక్ నివారణే ధ్యేయంగా గ్రామంలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను నియంత్రించే విధంగా తనదైన శైలిలో ఆలోచించి 10 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను తీసుకువచ్చిన వారికి 10 గ్రాముల వెండి ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని గ్రామంలో ప్రచారం నిర్వహించి వారం రోజులుగా ఈ కార్యక్రమా న్ని యుద్ధ ప్రాతిపదికన నిర్వహిస్తూ ఇప్పటికి సుమారు 10 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్ది రాష్ట్రాన్నే వారి గ్రామంవైపు చూసేలా చేశారు. శుక్రవారం ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి క్షీరసాగర్ గ్రామాన్ని సందర్శించి ప్లాస్టిక్ మహమ్మారిని తరిమికొట్టేందుకు కెబిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ నియంత్రించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచన మేరకు కెబిఆర్ ఫౌండేషన్ అధినేత కొన్యాల బాల్‌రెడ్డి ఇంత గొప్ప నిర్ణయం తీసుకోవడం రాష్ట్రానికే గర్వకారణమని ఆయనను ప్రశంసించారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో ఇప్పటికే పర్యావరణంతో పాటు భూమిపై బ్రతికే ప్రతి జీవికి హానికరం అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ వారి గ్రామాలను పచ్చదనం, పరిశుభ్రతతో పాటు ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని తెలిపారు. ఈ రోజు ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న క్షీరసాగర్ గ్రామం రాష్ట్ర వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటుందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపిస్తున్న గ్రామ సర్పంచ్ క్యాతి యాదమ్మ నర్సింగరావు, ఎంపిటిసి కొన్యాల మమత, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు, అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

**కొండపాక, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**

కుకునూరుపల్లి మండల కేంద్రానికి చెందిన బొగ్గుల రాములు గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు శుక్రవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్బంగా ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రైతు బంధు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దేవి రవీందర్ రూ॥ 5 వేలు, ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కొల సద్గుణ రూ॥ 5 వేల ఆర్థిక సహాయన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందించి ఓదార్చరు. అదే విధంగా ఎంపిటిసి భూములుగౌడ్ 50 కిలోల బియ్యం, మాజీ సర్పంచ్ బొడపట్ల ఐలం యాదవ్ 50 కిలోల బియ్యం అందించారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ సభ్యుడు పాల శంకర్, వార్డు సభ్యులు కొంతం రాజు, రాజకొండ కనకయ్య, గౌటి అనిల్, చిన్నరాజీగాని కనకయ్య, భూరమైన నర్సింలు, నాయకులు ఇండ్ల కనకయ్య, కొంతం రవి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా తిప్పారంలో భోగి నారాయణ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు ఈసాల కర్ణాకర్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ॥ 5 వేలు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొరె చరణ్, నాయకులు ఐలయ్య, మహేష్, సత్తయ్య, మహేందర్, శ్రీనివాస్, శేఖర్, కర్ణాకర్ పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**వెల్దుర్తి,ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** రైతులు ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన వెల్దుర్తి, కుకునూర్, యం.జలాల్‌పూర్, దామరంచ, ధర్మారం, అందుగులపల్లి, మానెపల్లి, మంగళపర్తి,యశ్వంతరావు పేట గ్రామాలలో వరి ధాన్యాం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధరకే రైతులకు ధాన్యం సేకరించడం జరుగుతుందని రైతులు అధైర్య పడోద్దని, దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప, జడ్పీటీసీ రమేష్‌గౌడ్, నాయకులు మురళి, పీఎసీఎస్ చైర్మన్ అనంతరెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోనే మైసమ్మకు బోనాల ఊరేగింపు

**వెల్దుర్తి,ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెల్దుర్తిలోని దేవతల చెరువు వద్ద బండపై వెలసిన శ్రీ మైసాసురమర్ధినిగా పెరు గాంచిన గోనే మైసమ్మ జాతరను గ్రామస్థులందరు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం నాడు గోనే మైసమ్మకు గంగపుత్రుల జల పందిరి,వివిధ కులాల వారిగా బోనాలను ఊరెగించారు.భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ఎస్ఐ మధు సుధన్ గౌడ్ ఆధ్వర్యంలో ఉత్సవాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ జాతర ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులను చెల్లించుకున్నారు. ఉత్సవ కమిటి సభ్యులు ఆంజనేయులు, శేకాగౌడ్, మోహన్‌రెడ్డి, కృష్ణాగౌడ్, వెంకటేశం, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శ్రావణ్, గంగాధర్, అశోక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

### మండల బిజెపి అధ్యక్షుడు విట్టల్



సమావేశంలో మాట్లాడుతున్న కోణం విఠల్

**పెద్దశంకరంపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** అకాల వర్షలతో పంటలు నష్టపోయిన రైతులందరికీ ప్రభుత్వ వెంటనే ఎకరానికి రూ25వేల నష్టపరిహారం చెల్లించాలని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దశంకరంపేటలోని బిజెపి కార్యాయలంలో నిర్వహించిన బిజెపి నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు ప్రభుత్వం అని గొప్పలు చెబుతున్న కేసిఆర్ ఒకవైపు అకాల వర్షంతో రైతులు నష్టపోతుంటే సిఎం కేసిఆర్ మాత్రం మంత్రులు ఎమ్మెల్యేలతో ప్లీనరీ సమావేశాలు నిర్వహిస్తూ రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. మార్చి 23వ తేదీన సిఎం కేసిఆర్ రైతులకు నష్టపరిహారం కింద రూ.10000 ఇస్తామని చెప్పినప్పటికీ ఇప్పటివరకు ఒక్కపైసా కూడా చెల్లించలేదన్నారు. తెలంగాణలో రైతుల పడుతున్న కష్టాలను పట్టించుకోకుండా పక్క రాష్ట్రమైన మహారాష్ట్రలో రైతు కిసాన్‌ర్యాలీ చేపడుతున్నా మనడం సిగ్గు చేటని అన్నారు. అన్నివర్గాల ప్రజలను మోసంచేస్తూ పాలన సాగిస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎన్నికల్లో సరైన గుణపాఠ చెప్పడానికి అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపు ఆయన నిచ్చారు. మండల బిజెపి నాయకులు బండల శ్రావన్ కుమార్ కృష్ణ, దమ్ము సాయిలు, కిషన్, సుధాకర్, కుమార్, మంగలి కృష్ణ, సంగమేశ్వర్, వెంకయ్య, విశ్వనాథం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుతో బాలుడు మృతి

### -కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**కొల్చారం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** మండలంలోని నాయిని జలాల్పూర్ తండాలో పాము కాటుతో మృతి చెందిన బాలుడి కుటుంబాన్ని శుక్రవారం నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి పరామర్శించారు. తండాకు చెందిన బిఆర్ఎస్ ఎస్టీ సెల్ కార్యకర్త చందర్‌నాయక్ మనవడు అక్షయ్ (6)కు కుటుంబ సభ్యులతో కలిసి నిద్రస్తున్న సమయంలో పాము కాటు వేయడంతో చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో తిరిగిరాని లోకాలకు చేరిపోయాడు. పాము కాటుకు బాలుడు మృతి చెందినట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే మృతుడి ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట ఎంపిపి అధ్యక్షులు కోరబోయిన మంజుల కాశీనాథ్, జడ్పీటిసి సభ్యులు మేఘమాల సంతోష్‌కుమార్, సర్పంచ్ కర్రీ లచ్చయ్య, రాయన్న, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాంపల్లి గౌరీశంకర్ గుప్తా, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



నేలరాలిన మామిడి కాయలను పరిశీలిస్తున్న టిపిసిసి నేత నరోత్తం

## వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### -టిపిసిసి నేత వై నరోత్తం

**ఝరాసంగం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** అకాల వర్షానికి, వడగండ్ల వానతో, ఈదురుగాలుల మూలంగా పంట నష్టం జరిగిన రైతులకు పంట నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని టిపిసిసి నేత వై నరోత్తం డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని బిడకన్నె గ్రామాన్ని పార్టీ నాయకులు, రైతులతో కలిసి చేరుకుని రైతులు సాగు చేస్తున్న పంటలను, పండిస్తున్న మామాడి తోటలను పరిశీలించారు. ఈ సందర్బంగా నరోత్తం మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం కురిసిన వర్షానికి మొక్కజొన్న, నీళ్ల జొన్న తదితర పంటలు నీటిపాలయినాయని, చెరుకు పంట పాక్షింగా పాడయిందని, ఈదురుగాలులు, వడగండ్లతో కాసిన మామిడి కాయలు నేలబారాయిని విచారం వ్యక్తం చేశారు. పంటలు దెబ్బతినడంతో రైతులు ఆర్థికంగా నష్టాలకు గురయ్యారని, అందుకు ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు మహ్మద్ యూసుఫ్, అమీన్, ఖదీర్ పాల్గొన్నారు.

## కుంభమేళలో భక్తులకు మజ్జిగ పంపిణీ

**సదాశివపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ న్యాల్‌కల్ మండల పరిధిలోని రాఘవాపూర్ గ్రామ శివారులో మంజీరా నది తీరంలో పంచవటి క్షేత్రం ఆవరణలో కొనసాగుతున్న మంజీర (గరుడ గంగ) కుంభమేళలో శుక్రవారం భక్తులకు మజ్జిగ పంపిణి చేశారు. రాష్ట్ర వీరశైవ జంగం అర్చక పురోహిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కుంభమేళ కార్యక్రమంలో 5వ రోజైన శుక్రవారం సంఘం బాధ్యులు కుంభమేళకు తరలివచ్చిన భక్తులకు మజ్జిగను అందచేశారు. సంఘం అధ్యక్షులు పురంతు వీరయ్యస్వామి, ఉపాధ్యక్షులు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి నందీశ్వర్, కోశాధికారి శైలపతి, సంయుక్త కార్యదర్శి మహేష్, పంచవటి క్షేత్రం ప్రధాన అర్చకులు అయ్యప్పస్వామి, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మడపతి మహేష స్వామి, ఉమ శంకర్‌స్వామి, రాష్ట్ర జంగమ సంఘం కార్యవర్గ సభ్యులు నాగయ్యస్వామి, నరేష్ స్వామి, శివప్రసాద్ స్వామి, విజయ్‌స్వామి, నాగభూషణం స్వామ,ఇ కేదార్‌నాథ్ స్వామి పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు డిఎస్‌పి సూచనలు



రోడ్డు ప్రమాదాల నివారణకు సూచనలు చేస్తున్న డిఎస్‌పి రఘు

**జహీరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** పట్టణ శివారులోని అల్గోల్ బైపాస్ రోడ్డుపై రోడ్డు ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని డిఎస్‌పి రఘు సూచించారు. శుక్రవారం పట్టణ ఎస్ఐ శ్రీకాంత్, ఎల్అండ్‌టి అధికారులతో కలిసి బైపాస్ లోని అల్గోల్ చౌరస్తాను పరిశీలించారు. ఈ సందర్బంగా డిఎస్‌పి రఘు మాట్లాడుతూ బైపాస్‌లోని అల్గోల్ క్రాస్ రోడ్డు వద్ద ప్రమాద హెచ్చరిక సూచిక బోర్డులు లేకపోవడాన్ని పరిశీలించి ప్రమాదానికి ఇది సైతం ఒక కారణమని సూచించారు. చౌరస్తాలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**హత్నూర, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:**

హత్నూర మండలం నసిపూర్ గ్రామశివారులో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృత్తిచెందారని హత్నూర ఎస్ఐ లక్ష్మారెడ్డి తెలిపారు. ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న పెద్దకం జర్ల గ్రామానికి చెందిన శేఖర్(22), ఉత్తరప్రదేశ్‌కు చెందిన కుత్తుబోద్దిన్(20) మృతిచెందినట్లు ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ లక్ష్మారెడ్డి తెలిపారు.

### విశ్లేషణాత్మక నివేదికను విడుదల చేసిన నేషనల్ డైమండ్ కౌన్సిల్

సహజ వజ్రాలపై అధికారవనరు అయిన నేచరల్ డైమండ్ కౌన్సిల్‌డైమండ్ ఫ్యాక్ట్స్ పరిశ్రమగురించి అపోహలు తప్పుడు భావనలు పేరిట తన 2023 విశ్లేషణాత్మక నివేదికను విడుదల చేసింది. ఈ నివేదిక ద్వారా నేచురల్ డైమండ్ కౌన్సిల్ సహజ వజ్రాలువాటి సింథటిక్ ప్రతిరూపాల గురించి తప్పుడు సమాచారాన్నిపరిష్కరించడానికి నడుం బిగించింది. ఈ సందర్బంగా ఎన్డీసీ సీఈవో డేవిడ్ కెల్లీ మాట్లాడుతూ వినియోదారులు గతంలో కంటే ఎక్కువ పరిశోధనాత్మకంగా వ్యవహరిస్తూ అవగాహన కలిగిన యుగంలో వారు కంపెనీల నుండి విలువలు బాధ్యతయుతమైన వ్యాపార పద్ధతుల గురించి మరీ ముఖ్యంగా తాము కొనుగోలు చేస్తున్న విస్తృత పరిశ్రమ గురించి తెలుసుకోవాలనుకుంటున్నారని అన్నారు.